క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను సిరికొండ జెడ్పీటీసీ మాన్సింగ్ నాయక్ శుక్రవారం అందజేశారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగన్న, పార్టీ నాయకులు మదన్, లస్కర్ పాల్గొన్నారు

సామూహిక సీమంతాలు



డిచ్పల్లి: మండలంలోని యానంపల్లి గ్రామంలోగల అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంగన్వాడీ సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ.. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరుపుకోవాలన్నారు. అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

సుద్దపల్లిలో రక్తదాన శిబిరం



డిచ్పల్లి: మండలం సుద్దపల్లిలో శుక్రవారం జిల్లా బీజేవైఎం కార్యదర్శి పానుగంటి సతీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా రెడ్క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రూరల్ ఇంచార్జీ కులాచారి దినేష్కుమార్ మాట్లాడుతూ.. రక్తదానం వల్ల ప్రాణాపాయంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. అనంతరం పలువురు యువకులు రక్తదానం చేశారు. ఎంపీపీ గద్దె భుమన్న, ఎంపీటీసీ ఎంబడి సంతోషం, రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ రవివర్మ, పార్టీ నాయకులు మూల జగన్రెడ్డి, గంగారెడ్డి, నరహరి, వినోద్ రెడ్డి, క్రాంతి, భూషణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ



మోపాల్(నిజామాబాద్రూరల్): మండలంలోని సింగంపల్లిలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం ఎంపీటీసీ రమేష్తో కలిసి సర్పంచ్ కోల గంగాధర్ భూమిపూజ చేశారు. ఎన్డీసీసీబీ డైరెక్టర్ గోర్కంటి లింగం, సర్పంచులు,ఎంపీటీసీలు,ఉపసర్పంచులు, నాయకులు కన్నీరాం, నరేష్ నాయక్, పరుశరాం, శశాంక్రెడ్డి, గంగాధర్ యాదవ్, రాజు, పీఆర్ ఏఈ స్రవంతి,వీడీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

త్యాగాలు ఒకరివి.. బోగాలు ఇంకొకరివి



నందిపేట్(ఆర్మూర్): తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో మంది త్యాగాలు చేస్తే, బోగాలు మాత్రం ఇంకొకరు అనుభవిస్తున్నారని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు గంగాధర్ విమర్శించారు. ఈమేరకు శుక్రవారం నందిపేట మండల డిప్యూటీ తహసీల్దార్ వసంత రావుకు వారు వినతిపత్రం అందజేశారు. దశాబ్ది సంబురాలలో రాష్ట్రం కోసం పోరాడిన ప్రజల ఆశలు, ఆకాంక్షల మాటేమిటని ప్రశ్నించారు. సంబురాలు అధికారంలో ఉన్నవారికే పరిమితమయ్యాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పరిపాలన కొనసాగాలని కోరారు. నాయకులు సాయరెడ్డి, రాజలింగం, దువన్న, మల్లయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న బడిబాట



బోధన్ రూరల్ (బోధన్): ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం శుక్రవారం బోధన్ మండలంలో కొనసాగింది. ఈసందర్భంగా ఊటీపల్లి ఉర్దూ మీడియం, బెల్లాల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లో తిరుగుతూ, బడి ఈడు పిల్లల తల్లిదండ్రులను కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఉచిత విద్య, భోజనం, ఆంగ్లంలో మాధ్యమ బోధన అందిస్తున్నామని తెలిపారు.

ప్రజా సంక్షేమమే మొదటి కర్తవ్యం

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్గుప్తా
- నగరంలో ఘనంగా సంక్షేమ సంబురాలు



గొల్లకుర్మలకు గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్గుప్తా

నిజామాబాద్నాగారం: ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేయడమే మొదటి కర్తవ్యమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్గుప్తా తెలిపారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్లో శుక్రవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలతో రాష్ట్రంలో 13లక్షల నిరు పేద కుటుంబాలకు లబ్ధి జరిగిందన్నారు. వృద్ధులకు వికలాంగులకు, ఒంటరి మహిళలకు ఆసరాగా పింఛన్లు ఇస్తూ భరోసా కల్పిస్తున్నామన్నారు. విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేసి కార్పొరేట్ విద్య అందిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, పట్టణీకరణను దృష్టిలో ఉంచుకొని నగర ప్రజలకు మరిన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం వెనుకబడిన తరగతులు, కుల వృత్తుల వారికి రూ.1 లక్ష రుణ సహాయం చెక్కులను పంపిణీ చేశారు. గొల్లకుర్మలకు గొర్రెలు పంపిణీ చేశారు. మేయర్ దండు నీతూ కిరణ్, సుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు, కార్పొరేటర్లు, సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించాలి



పోలీస్స్టేషన్ను పరిశీలిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే

ఖలీల్వాడి: పోలీస్స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్గుప్తా సూచించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నగరంలోని రెండో టౌన్ పోలీస్ స్టేషన్ను శుక్రవారం ఎమ్మెల్యే సందర్శించారు. స్టేషన్లోని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ను శుభ్రంగా ఉంచినందుకు ఎస్సై పూర్ణేశ్వర్ను అభినందించారు.సీఐ వెంకట నారాయణ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మేరు సంఘం సభ్యులు

నిజామాబాద్నాగారం: బీసీ కులవృత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహకారం అందిస్తున్న సందర్భంగా మేరు కులవృత్తిదారులను కూడా గుర్తించి జాబితాలో చేర్చినందుకు శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే గణేశ్గుప్తాను మేరు సంఘం జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు సోమ హన్మాంత రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల్కం గంగాకిషన్, జిల్లా కోశాధికారి కొట్టూర్ చంద్రకాంత్, నగర అధ్యక్షుడు మంతెన దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి



జక్రాన్పల్లిలో మాట్లాడుతున్న సూర్య శివాజీ

జక్రాన్పల్లి: బీడీ కార్మికులందరికీ రూ. రెండు వేల జీవన భృతి ఇవ్వాలని ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన బీడీ కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 ఫిబ్రవరి 28నాటికి పీఎఫ్ ఉన్న వారికి మాత్రమే జీవన భృతి ఇస్తున్నారని తెలిపారు. 2019 సెప్టెంబర్ 17న కటాఫ్ తేదీని ఎత్తివేస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కానీ ఇప్పటి వరకు అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం ఇకనైన బీడీ కార్మికులకు జీవన భృతి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీడీ కార్మికులతో కలిసి ఐక్యంగా ఉద్యమిస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, గోదావరి, సాయమ్మ, లక్ష్మీ, రూప, గంగు తదితరులు పాల్గొన్నారు.

యువత పోరాటాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న పీడీఎస్యూ నాయకులు

నిజామాబాద్అర్బన్: తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల అమలు కోసం విద్యార్థులు, యువత పోరాటాలకు సిద్ధం కావాలని పీడీఎస్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు నరేందర్, గణేష్లు అన్నారు. నగరంలోని గిరిరాజ్ కళాశాలలో శుక్రవారం దశాబ్ది ఉత్సవాలకు వ్యతిరేకంగా సెమినార్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యోగులు, కార్మిక, కర్షక ప్రజా పోరాటాల ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. కానీ ఆ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా ప్రస్తుతం పాలన నడుస్తుందన్నారు. టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, లేనియెడల మరోసారి అసెంబ్లీ, ప్రగతి భవన్ను ముట్టడిస్తామని హెచ్చరించారు. నాయకులు అనిల్, నాగేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పించాలి



బోధన్ డిపోలో మాట్లాడుతున్న అధికారులు

బోధన్: ఆర్టీసీ అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సంస్థకు, ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా ఉండాలని ఎంవీఐ యశ్వంత్ కుమార్ నూతనంగా నియామకమైన విలేజ్ బస్ ఆఫీసర్స్కు సూచించారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం నిర్వహించిన విలేజ్ బస్ ఆఫీసర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సభలు, సమావేశాలు నిర్వహించాలని, సంస్థ మార్గదర్శకాలను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని వారికి పేర్కొన్నారు. డీఎం టీఎస్ స్వామి మాట్లాడుతూ.. డిపోలో 32 మందిని విలేజ్ బస్ ఆఫీసర్స్గా నియమించామని, వీరు నెలకు రెండు సార్లు గ్రామాలకు వెళ్లి ప్రజల అవసరాలు, సమస్యలను తెలుసుకుంటారన్నారు.

ప్రయివేట్ వాహనాలకు దూరంగా ఉండాలి..

ఆర్మూర్టౌన్: ప్రయాణికులు ప్రయివేట్ వాహనాలకు దూరంగా ఉండి, ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని ఎంవీఐ వెంకటస్వామి అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్లో శుక్రవారం విలేజ్ బస్ ఆఫీసర్ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా విలేజ్ బస్ ఆఫీసర్లకు ఎంవీఐ వెంకటస్వామి కిట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విలేజ్ బస్ ఆఫీసర్లు సంస్థకు, ప్రజలకు మధ్య వారధిగా నిలబడి ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆర్మూర్ డిపో పరిధిలో 28 విలేజ్ ఆఫీసర్లను నియమించామన్నారు. డిప్యూటీ ఆర్ఎం పారు, డిపో మేనేజర్ కవిత, పృథ్వీరాజ్, సాయన్న, విలేజ్ బస్సు ఆఫీసర్లు పాల్గొన్నారు.

'గడపగడపకి కాంగ్రెస్'



నిజామాబాద్నాగారం: నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశవేణు ఆధ్వర్యంలో శుక్రవారం 43వ డివిజన్లో పార్టీ నాయకులు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసే అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్బిన్ హందాన్, గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని బడులపై చర్యలు తీసుకోండి



నిజామాబాద్అర్బన్: నగరంలో అనుమతి లేని, ని బంధనలు పాటించని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈమేరకు శుక్రవారం పీడీఎస్ యూ ఆధ్వర్యంలో డీఈవో దుర్గాప్రసాద్కు వినతిప త్రం అందజేశారు. నిజామాబాద్లోని చాలా వి ద్యాసంస్థలలో ఫైర్ సేఫ్టీ, ఆట స్థలాలు లేవని, అధికారులు తనిఖీలు నిర్వహించి ఆయా విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిచో ఆందోళన లు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు మనోజ్,విజయ్,రంజిత్, ప్రమోద్ పాల్గొన్నారు.

స్కావెంజర్లు, అటెండర్లను నియమించండి

నిజామాబాద్అర్బన్: ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు, అటెండర్లను నియమించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్పై నిర్ణయం తీసుకొని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. లేదంటే విద్యా వలంటీర్ల నియామకం పూర్తి చేయాలన్నారు. బడుల్లో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేయాలన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

రుద్రూర్: చందూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీమహాలక్ష్మీదేవి ఆలయ అభివృద్ధికి శుక్రవారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, జెడ్పీటీసీ అంబర్సింగ్ రూ.21వేల విరాళాన్ని అందించారు. వైస్ ఎంపీపీ దశాగౌడ్, ఆలయ కమిటి అధ్యక్షుడు అర్కెల సాయరెడ్డి, నర్సారెడ్డి, గంగారెడ్డి ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

ప్రమాదకరంగా మ్యాన్హోల్



నిజామాబాద్ సిటీ: మహాలక్ష్మీనగర్ కాలనీలోని మహాలక్ష్మీ ఆలయం సమీపంలో డ్రెయినేజీపై కల్వర్టు నిర్మించారు. కానీ కల్వర్టు మధ్యలో ఏర్పాటు చేసిన మ్యాన్ హోల్కు మూత ఏర్పాటు చేయలేదు. దీంతో పలువురు వాహనదారులు మ్యాన్హోల్ గుర్తించకపోవటంతో వాహనాలు అందులో పడుతున్నాయి. అంతేగాక కాలనీలో రోడ్డుపై చిన్నపిల్లలు ఆడుకుంటూ మ్యాన్హోల్లో పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తెరిచి ఉన్న మ్యాన్హోల్పై మూత ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: **ఇనాయత్ కరీం,** మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారి, నిజామాబాద్

ఫోన్ నంబర్ : **7815957053**

సాదాసీదాగా డిచ్పల్లి మండల సమావేశం



మాట్లాడుతున్న డిచ్పల్లి ఎంపీపీ గద్దె భూమన్న

డిచ్పల్లి: మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీపీ గద్దె భూమన్న అధ్యక్షతన నిర్వహించిన డిచ్పల్లి మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. మండలంలోని 34 గ్రామాలకు చెందిన ఒక్క సర్పంచ్ కూడా సమావేశానికి హాజరు కాలేదు. కేవలం ఏడుగురు ఎంపీటీసీలు మాత్రమే సభకు హాజరయ్యారు. ట్రాన్స్కో సిబ్బంది డబ్బులు ఇవ్వనిదే గ్రామాల్లో ఏ పని చేయడం లేదని సాంపల్లి ఎంపీటీసీ బిక్యానాయక్ ఆరోపించారు. అలా ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని, చర్యలు తీసుకుంటామని ట్రాన్స్కో ఏఈ సాయిలు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న కార్యకలాపాలను స్థానిక ప్రజాప్రతినిధులకు తెలుపడం లేదని అమృతాపూర్ ఎంపీటీసీ సాయిలు సభ దృష్టికి తెచ్చారు. పలు విభాగాల అధికారులు హాజరు కాకపోవడంపై ఎంపీపీ భూమన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరైన అధికారుల వివరాలను కలెక్టర్, జెడ్పీ సీఈవోకు పంపిస్తామని ఎంపీడీవో టీఎస్ గోపిబాబు తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్అండ్బీ ఏఈ మనోహర్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వడ్డెరుల హక్కులు సాధించుకుందాం



వడ్డెర ట్రస్ట్ డైరెక్టర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న సంఘ నాయకులు

నిజామాబాద్నాగారం: జిల్లాలో ఉన్న వడ్డెర కులస్తులు అందరు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకుందామని వడ్డెర ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణరాజు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో శుక్రవారం ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉన్న వడ్డెరుల కోసం హైదరాబాద్లో ఒక ఎకరం స్థలంలో ఆత్మగౌరవ భవనంలో విద్యార్థి వసతిగృహంలో మ్యారేజ్హాల్, గ్రంథాలయం, ప్రత్యేక గదులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం భూమి పూజ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం ట్రస్ట్ డైరెక్టర్స్కు నియామక పత్రాలు అందజేశారు. ఎత్తరి అంతయ్య, శంకర్, రాములు, ప్రసాద్, నాగేష్, రాజు తదితరులు ఉన్నారు.

డీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా సుమన్



నిజామాబాద్అర్బన్: ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కండెల సుమన్ మహారాజును నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. సుమన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు కోఆర్డినేటర్గా కూడ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. సుమన్కు పలువురు దళిత సంఘాల బహుజన సంఘాల నేతలు అభినందనలు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,800	వెండి (కిలో)	76,200
22 క్యారెట్స్	56,980		- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్సేల్	రిటైల్		హోల్సేల్	రిటైల్
టమాట	25	50	క్యాప్సికం	60	80
బెండకాయ	30	50	గాజరుగడ్డ	35	50
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	50	60
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	120	140	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	18	40
వంకాయ	20	40	గోబిపువ్వు	25	50
పాలకూర	30	50	బీట్రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	45	60
కొత్తిమీర	50	70	చిక్కుడుకాయ	50	70
పుదీనా	60	80			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 కౌశిక్వర్మ- 10.50
విమానం-1.30, 7.30
పరేషాన్-4.30, ఇంటింటి రామాయణం -10.30

స్క్రీన్-2 టక్కర్ -10.50 7.30
మేమ్ ఫేమస్ - 01.35
విమానం -4.30
అన్స్టాపబుల్ -10.20

స్క్రీన్-3 ట్రాన్స్ఫార్మర్స్ -11.00,4.40, 7.30,10.30,10.40
యూనివర్సిటీ -1.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 విమానం -11.10,4.50,10.35
జర హట్కే జర బచ్కే(హిందీ) -1.55
టక్కర్ -7.35

స్క్రీన్-2 టక్కర్ -10.15
3డీ-ట్రాన్స్ఫార్మర్స్(ఇంగ్లీష్) - 1.15, 4.10, 7.05, 10.00

స్క్రీన్-3 అన్స్టాపబుల్ -11.10 7.45
పరేషాన్ -1.45
స్పైడర్మాన్- (ఇంగ్లీష్) -4.40
మేమ్ ఫేమస్ -10.20

స్క్రీన్-4 కౌశిక్వర్మ -11.05
ఇంటింటి రామాయణం -4.20,7.15
జర హట్కే జర బచ్కే(హిందీ) -10.10

దేవి	బిచ్చగాడు2
నటరాజ్	ట్రాన్స్ఫార్మర్స్
లలితామహల్	టక్కర్
విజయ్	అన్స్టాపబుల్

అభివృద్ధి పనులకు ఏకగ్రీవ ఆమోదం





ఆర్మూర్లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్పర్సన్ పండిత్ వినీత.. నిరసన తెలుపుతున్న బీజేపీ కౌన్సిలర్లు

ఆర్మూర్టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి, ఆమోదించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్పర్సన్ పండిత్ వినీత అధ్యక్షతనలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మొత్తం 71 అంశాలను బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. చైర్పర్సన్ మాట్లాడుతూ.. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు.

బీజేపీ కౌన్సిలర్ల నిరసన

మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఒకే అంశం చదివి 71అంశాలను ఏకగ్రీవంగా తీర్మానం చేయడంపై బీజేపీ కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారు. అలాగే బీజేపీ వార్డులకు రూ. 5లక్షలకు కేటాయించి, బీఆర్ఎస్ కౌన్సిలర్ల వార్డులకు రూ. 10లక్షల నిధులను కేటాయించడం సరికాదన్నారు. మున్సిపల్లో జరుగుతున్న అవినీతిపై కలెక్టర్ విచారణ జరపాలని బీజేపీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.

ప్రజలకు ఏం మేలు చేశారని ఉత్సవాలు!



బోధన్: తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు ఏమి మేలు చేశారని దశాబ్ది ఉత్సవాలు జరుపుతారని బీజేపీ నియోజకవర్గ నాయకులు మేడపాటి ప్రకాష్రెడ్డి, వడ్డె మోహన్రెడ్డిలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పట్టణంలోని శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే షకీల్ అభివృద్ధికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదని చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. బోధన్, ఎడపల్లి, నవీపేట రైల్వే ఆర్వోబీలకు కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. నియోజక వర్గంలో చేపట్టిన చెక్డ్యాంలు, నేషనల్ హైవే రోడ్ల నిర్మాణానికి రూ. కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. సొంత పార్టీ మున్సిపల్ చైర్పర్సన్పై ప్రొటోకాల్ పాటించకుండా మహిళలను అగౌరవ పరుస్తున్నారని ఆరోపించారు. రైతుల ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని వెల్లడించారు.